

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 17 అక్టోబరు 2025 | పేజీలు 8


# ఆదివాసి చెంచుల ప్రగతితోనే వికసిత్ భారత్

- పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి
- అధికారులకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదేశం




**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** ఆదివాసీ చెంచుల సర్వతో ముఖాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు చివరి లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆదివాసి చెంచుల ప్రగతి తోనే వికసిత్ భారత్ ప్రకాశిస్తుందన్నారు. భారతదేశాన్ని క్షయవ్యాధి రహిత దేశంగా తీర్చిదిద్దడంలో సామాజిక ప్రము ఖులు, కళాకారులు, రచయితలు, భాగస్వాములు కావాలి అని ఆయన కోరారు. జిల్లాలో ఉన్న 1441 మంది చెంచుల సమగ్ర, సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు చివరి లబ్ధిదారునికి వరకు చేరాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం కార్యక్రమానికి హాజరైన అనంతరం రాష్ట్రగవర్నర్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధరంగాల ప్రముఖులతో ముఖాముఖి కార్యక్రమంలో గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డి.కె .అరుణ, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఐజి.ఎల్.ఎస్. చౌహాన్, ఎస్.పి.డి.జానకిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న ప్రధాన మంత్రి జన్మన్, దర్తి ఆబా అభియాన్ పథకాల ద్వారా, స్వయం ఉపాధి, సౌర విద్యుత్తు,పక్కా ఇండ్లు, విద్య తదితర పథకాలు చెంచులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షయ వ్యాధి ముందస్తు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని, క్షయ రహిత జిల్లా,రాష్ట్రంగా రూపొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్న మూఢాచారాలు, రుగ్మతలను పారద్రోలడంలో సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు, రచయితలు, కవులు, కళాకారులు వీధి నాటకాలు, జానపద గేయాలు, రచనలు, ద్వారా అవగాహన కల్పించి సామాజిక రుగ్మతలను, క్షయ వ్యాధిని రూపుమాపడంలో ప్రముఖులు తమవంతు కృషి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు వినూత్న కార్యక్రమాల ద్వారా చెంచులు, ఆదివాసీ మహిళలను మహిళా సంఘాలలో చేర్చుకుంటూ వారి ఆర్థిక స్వావలంబన అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా విశిష్టత, ప్రముఖ పర్యాటక స్థలాలు, విద్య, వైద్యం, వివిధ శాఖల ద్వారా సాధించిన అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు.

మిగతా 2లో






## ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో కొత్త మెనూను ఆవిష్కరించిన కలెక్టర్




**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025-26 మెనూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025%-%26 విద్యా సంవత్సరానికి కొత్త, పోషకాహార మెనూ అమలులోకి వచ్చిందని తెలిపారు. మంచి ఆహారం, మంచి ఆరోగ్యం, మంచి విద్య ఈ మూడు ఒకదానికొకటి విడదీయరాని అంశాలు అని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడే విధంగా నిత్య ఆహారంలో పోషక పదార్థాలు ఉండేలా కొత్త మెనూను రూపొందించామని తెలిపారు. పిల్లల శ్రేయస్సు దృష్ట్యా ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, వంటశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. హాస్టళ్లలో వండే ప్రతి భోజనం తాజా పదార్థాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులకు భోజనం సమయానికి అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నుషిత,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి వారిని అభినందిస్తూ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వారు తో కలిసి జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇళ్ళు పేరుతో ఐదు లక్షలు రూపాయలతో ఇంటి నిర్మాణాలు

## డాక్టర్ గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



- డాక్టర్‌కు షోకాస్ నోటీస్ జారీ
- తెలకపల్లి పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**తెలకపల్లి సూర్యన్యూస్:** గురువారం తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి, ఫార్మసీలోని మందుల స్టాక్, రోగులకు అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు వంటి వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించేలా కలెక్టర్ స్వయంగా తన రక్తపోటు (బిపి)ని పరీక్షించుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ సందర్శించిన సమయంలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడంపై డాక్టర్‌కు షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్‌కు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి అధిక నిధులు ఖర్చు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (%ూఎజం%), ఉప కేంద్రాలు, సమాజ ఆరోగ్య కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కేంద్రాల్లో పనిచేసే వైద్యులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, ఉత్తమ వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత తమదేనని గుర్తుచేశారు. ఆసుపత్రులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. శుభ్రత, ఔషధాల లభ్యత, ప్రసూతి సేవలు, అత్యవసర చికిత్స వంటి అంశాల్లో ఎటువంటిలోపం ఉండకూడదని అధికారు లు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్సీలలో గర్భవతుల కు అన్ని వసతులు కల్పించి డెలివరీల సంఖ్య పెంచాలని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్సీలలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ప్రతిరోజూ ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బంది, రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉన్నారా లేదా, ఇక్కడ ఎంతమంది డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారు, ప్రతివార్డులో అవసరమైన పరికరాలు ఉన్నాయా అనే విషయాలను కూడా వివరంగా తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది బాగా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

# ఎంఎస్ఎన్‌కు డాక్టరేట్ ప్రదానం పట్ల గర్వంగా ఉంది

## - ఎంఎస్ఎన్ గురువు - వెంకోజీ





**మహబూబ్ నగర్ సూర్యన్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సత్యనారాయణ రెడ్డికి గురువారం పాలమూరు విశ్వ విద్యాలయంలో ఫార్మసీ రంగంలో చేసిన కృషికి గాను గౌరవ డాక్టరేట్ పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అందుకున్నారు. వెంకోజీ మాట్లాడుతూ,జడ్ పి హెచ్ ఎస్ ఎన్మంగండ్లలో మన్నె సత్యనారాయణ రెడ్డికి 1966 నుండి 1971 వరకు బోధించిన విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకోజీ హర్షం వ్యక్తపరిచారు.నవాబ్ పేట మండలం గురుకుంట గ్రామంలో అచ్చిరెడ్డి సోమేశ్వరమ్మ దంపతులకు జన్మించిన ఐదు మంది సంతానం. వరలక్ష్మమ్మ, వెంకట్ రామ్ రెడ్డి,వెంకట్ ప్రతాప్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి.ఎం ఎస్ ఎన్ వ్యవసాయ కుటుంబం నుండి స్వశక్తితో ఎదిగి అందరికీ మార్గదర్శిగా నిలిచారన్నారు. మున్ముందు కూడా ఫార్మసీ రంగంలో మరిన్ని ఆవిష్కరణలు గావించి ప్రపంచ దిగ్గజంగా ఎదగాలని తనకు విద్యాబుద్ధులు బోధించిన గురువుగా గర్వపడుతున్నానని వెంకోజీ అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ సమీక్ష

## - అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే అధికారులపై కఠిన చర్యలు
## - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వేగం పెంచాలని సూచన
## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులకు మెప్మా ద్వారా బ్యాంకు రుణాలు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం సాయంత్రం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో, అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారిగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాల పురోగతిపై కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ టి అశోక్, హౌసింగ్ పీడీ సంగప్ప, డిప్యూటీసీఈవో గోపాల్ నాయక్,ఈఈ పంచాయతీరాజ్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చెంచుల ప్రగతితోనే వికసిత్ భారత్

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాకు చెందిన విద్య, వైద్యం, క్రీడలు, రచనలు, సేంద్రియ వ్యవసాయం, సామాజికసేవ వివిధ రంగాలలో 16 మంది ప్రముఖులు తమతమ రంగాల్లో నిర్వహించిన సేవలను సమావేశంలో వివరించారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్‌లు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. తర్వాత గవర్నర్ గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య శాఖ, మెప్మా ద్వారా, రెడ్ క్రాస్ సొసైటీ,మహిళా శిశు సంక్షేమ శాఖ,తదితర శాఖలు ఏర్పాటు చెందిన స్టాళ్లను పరిశీలించారు. ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద చెంచులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన మొబైల్ వైద్య వాహనాన్ని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కనాటినీళ్లు పోశారు. అధికారులతో గ్రూప్‌ఫోటోలు దిగారు. జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## - డాక్టర్.శ్రావణ్ కుమార్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు ప్రత్యేక వైద్య-ఆరోగ్య శిబిరంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సలహా సూచనలు చేశారు.ఈ సందర్భంగా,డా.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, చేతులు, కాళు సబ్బుతో శుభ్రం చేసుకోవడం, తలవెంట్రుకలు, గోళ్లు పెరగకుండా కత్తిరించుకోవడం, ప్రతిరోజు స్నానం చేయడం,శుభ్రమైన ఉతికిన దుస్తులను ధరించాలని, ఎప్పుడు నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి, ముక్కుకు అడ్డంగాచేతి రుమాళ్లను ఉపయోగించాలని, వీధుల్లో, రోడ్ల వెంబడి అమ్మే తిను పదార్థాలను తీసుకోరాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది,ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

## - అఖిలపక్ష పార్టీల జేఏసి పిలుపు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18న తెలంగాణబంద్‌ను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ శిబిరం వద్ద గురువారం తెలంగాణ బంద్ పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేందర్, బహుజన మేధావి కానుగుల జంగయ్య, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సిపిఐ పరుషరాములు, ఎమ్మార్పీఎస్ వీరస్వామి,శేఖర్, ఊరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఎల్లయ్య గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం



**రాజోలి సూర్యన్యూస్:** రాజోలిమండల కేంద్రము లోని ఎంపీపీ ఎస్ పాఠశాలకు చిన్న బడికి జుజారే పరుశురాం అనే పూర్వ విద్యార్థి పాఠశాలకు 15వేల విలువచేసే ఒక సిపియు విరాళంగా ఇవ్వడం జరిగినది తాను చదువుకున్న పాఠశాలకుఈ విధంగా సహాయపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని పరుశురాం అన్నారు దీనికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అతనినీ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పరుశురాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హౌసింగ్ అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిందన్నారు. నారాయణపేట జిల్లా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రదర్శించిందని రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్ ప్రశంసించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి కృషిచేసిన హౌసింగ్ సిబ్బంది నీ జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం హౌసింగ్ పీడీ శంకర్ నీ సన్మానం చేశారు.

# ఎం.ఏ తెలుగులో గోల్డ్ మెడల్ పథకం సాధించిన కోళ్ల రేణుక




**పాలమూరు సూర్య న్యూస్:** చిన్నంబావి అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల రేణుక పాలమూరు యూనివర్సిటీలో చదువుతూ ఎంఏ తెలుగులో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ పథకాన్ని, పట్టా అందుకున్నారు. గురువారం పాలమూరు యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఆమెగోల్డ్ మెడల్ పథకాన్ని అందుకున్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన రేణుక తల్లిదండ్రులు శంకరమ్మ, సంగమేశ్వర్ ప్రోత్సాహం,పెద్దనాన్న వడ్డేమాన్ బాలపీరు సహకారంతో ఉన్నత చదువుల్లో రాణించారు. గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ పథకాన్ని అందుకున్న సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపక బృందం, ప్రముఖులు, రేణుక కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

## - బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్
## - పాలకులకు, కోర్టులకు బీసీలు కనిపించడం లేదు : అజయ్ కుమార్ యాదవ్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన బీసీ జన చైతన్య వేదిక, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి, హిందూ కులాల ఐక్య వేదిక, మండల్ ఆర్మీ తెలంగాణ, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు, పాలకులకు, కోర్టులకు బీసీలు కనిపించడం లేదు. దేశ, రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు ఏ రంగంలోనూ సరైన ప్రాతినిధ్యం పొందడంలేదు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి చేటు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏడు దశాబ్దాలుగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నాయని ఆయన అన్నారు. బీసీ ప్రజలు దేశ సంపదను సృష్టించేవారే అయినా, వారికి న్యాయస్థానాలు, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం దక్కడం లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బీసీలను మోసం చేస్తూ వస్తోందని, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా బీసీల సమస్యలపై మౌనం వహించడం బాధాకరం అని విమర్శించారు.విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఈ బంద్‌ను బీసీ కుల సంఘాలు ఐక్యంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిపిఆర్ విధానము గురించి విద్యార్థులకు అవగహన



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రము లో గురువారం రోజూ మండల వైద్యాధికారి డాక్టర్ మధు బాబు గారి ఆదేశాలతో ఆశా వర్కర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి అక్కడ విద్యార్థిని విద్యార్థుల కు సి పి ఆర్ అంటే ఏమిటి సి పి ఆర్ విధానము గురించి అత్యవసర పరిస్థితులలో కూడా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అలాగే పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సువర్ణ ఆశా వర్కర్స్ మంజుల రేణుక జయంతి సుజాత మహా లక్ష్మీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

# నేడు మక్తల్‌కు మంత్రులు రాక

**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడల, యువజన సర్వీసుల మత్స్య శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంగబండ రిజర్వాయర్, మక్తల్ పెద్దచెరువు లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఉంటుంది,అని ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, జిల్లా ముదిరాజులు, మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆర్డిఓ



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను గురు వారం కల్వకుర్తి ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి సందర్శించారు. విద్యార్థినీలకు నాసిక రకమైన భోజనం అందిస్తున్నారని, కనీస మౌలిక వసతులు కూడా కల్పించడం లేదని గత కొన్ని రోజుల నుండి విద్యార్థినీలు ఆందోళన చేపట్టిన విషయంపై ఆర్డిఓ ఆరా తీశారు, విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, నాసికరమైన ఆహారం అందించడం పై ఆర్డిఓ తీవ్రంగా మండిపడ్డారు, విద్యార్థినిలకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు, విద్యార్థి నీల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని చర్యలు తప్పవని ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి హెచ్చరించారు, మెనూ ప్రకారం భోజనం అందించాలని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు, ఫ్యాన్లు, లైట్లను వెంటనే తెప్పించి అమర్చారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి సంపక్తి భోజనం చేశారు, డిటిడిఓ, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు శాన్ వాజ్ ఖాన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## వరి సాగులో ఆకుచివర కత్తిరింపు పై అవగాహన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో పాలెం వ్యవసాయ కళాశాల రాబోయే విద్యార్థులు వరి సాగులో ఆకు చివర కత్తిరింపు పై రైతులకు అవగాహన చేశారు, వరిలో కాండం తోలుచు పురుగు వ్యాధి నివారణ, మంచి పెరుగుదల, సమానమైన మొలకల కోసం ఈ పద్ధతిని అవలంబించాలని రైతులకు అవగాహన చేశారు, అదేవిధంగా రైతులకు సాంకేతిక సూచనలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు వివరించి అవగాహన చేశారు, రావేపు విద్యార్థులు కే.మౌనిక, బి. చైతన్య, సి. స్వర్ణలత, శ్రావణి, కీర్తన, నారాయణమ్మ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం భద్రత కల్పించాలి



**గండీడు మేజర్ న్యూస్:** వ్యవసాయ కూలీల ఆహార భద్రత, జీవనోపాధికి ప్రభుత్వం భద్రత కల్పించి, పనికి తగ్గ వేతనం అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం గండీడ్ మండలం కోఆర్డినేటర్ జి.జ్యోతి ఆధ్వర్యంలో గండీడ్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు చాలీచాలని వేతనంతో కుటుంబం గడవక ఆకలితో అలమటిస్తుంటే ప్రభుత్వం ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకోవడం సరైన విధానం కాదు అని అన్నారు. అక్టోబర్ 16వ తేదీన ప్రపంచ ఆహార దినోత్సవం కాకుండా ఆకలి రోజుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కూలీలు చాలీచాలని డబ్బులతో నిత్యవసర సరుకులు కొనలేక చిన్నపిల్లల, వృద్ధులు ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగం మరియు దాని అనుబంధ రంగం కూలీలను నైపుణ్యత గల కూలీలుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కనీస వేతనం 920 రూపాయలుగా నిర్ధారించాలని, ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలికి వ్యక్తిగత జాబ్ కార్డును మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, వెంకటయ్య, కిష్టమ్మ, రాజు, చెన్నమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ మండల కమిటీ సమావేశం



**రేవల్లి సూర్య :** సమాజంలో ఉన్న బాలల హక్కులను పరిరక్షించడానికి, వారి సంక్షేమాన్ని పర్యవేక్షించడం కోసం మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీని సమావేశం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు వంటి సమస్యలను అరికట్టాలని మాట్లాడారు. బాలల పరిరక్షణ పోస్టర్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, మండల అభివృద్ధి అధికారి, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలన

- విద్యార్థుల హాజరు శాతం పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే
- పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌ను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, బోధనా ప్రమాణాలను పరిశీలించారు. కలెక్టర్ పాఠశాల తరగతులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారో, వారిలో ఈరోజు ఎంతమంది హాజరయ్యారో తెలుసుకున్నారు. 126 మంది విద్యార్థుల్లో కేవలం 91 మంది మాత్రమే హాజరయ్యారని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడి పైనే ఉంటుంది. ప్రతి ఉపాధ్యాయుడు కూడా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని 100% హాజరు సాధించేలా చర్యలు తీసుకోవాలి, అనికలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఉపాధ్యాయులు ఫేషియల్ అటెండెన్స్ విధానం పద్ధతిని సక్రమంగా అమలు చేస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తుండాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.





గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి వారం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని అంచనా వేయండి, అని ఆయన ఉపాధ్యాయులకు ఆదేశించారు. తరగతి గదుల్లో బోధనను మరింత ప్రాక్టికల్‌గా, ఆసక్తికరంగా మార్చాలని సూచిస్తూ, దీర్ఘకాలంగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులతో సమీక్షలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి, శుభ్రత, పాఠశాల నిర్వహణ, మరియు విద్యార్థుల క్రమశిక్షణపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయ లోపం

- రాయవరం 83 సర్వేనెంబర్ రైతుల నుండి రెవిన్యూ అధికారులు వివరాలు సేకరణ
- ఫారెస్ట్ అధికారుల కోసం వెదురు చూసి-వెనుతిరిగిన రెవిన్యూ అధికారులు
- గ్రామ రెవెన్యూ భూమి పట్ల స్పష్టత ఇవ్వాలని రైతుల డిమాండ్



**లింగాల సూర్య న్యూస్:** రెవెన్యూ ఫారెస్ట్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో మండల పరిధిలోని రాయవరం రెవెన్యూ శివారులోని 83 సర్వేనెంబర్ భూ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులు, గ్రామస్తుల నుండి వివరాలను సేకరించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు చొరవ చూపడం లేదని రైతులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ పాండునాయక్ ఫారెస్ట్ అధికారులకు, రైతులకు, గ్రామస్తులకు సమాచారమిచ్చి గురువారం 83 సర్వే నెంబర్ క్షేత్రస్థాయి పరిశీలన కోసం రెవిన్యూ అధికారులు వెళ్లారు. రైతులు, గ్రామస్తులతో కలిసి రెవిన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులకై గంటల తరబడి వేచిచూసి పలుమార్లు సెల్ ఫోన్ కు కాల్ చేసిన ప్రయోజనం లేకపోవడంతో చేసేదిలేక వేణుతిరిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 83 రెవెన్యూ సర్వే నెంబర్ కింద సాగులో ఉన్న క్యాంపు రాయవరం, రాయవరం రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృషి చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని రాగా గతంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశిచండంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు వెంట రాగా ఆర్డీవో మాధవి, తాసిల్దార్ పాండు నాయక్ , సర్వేయర్ రాంబాబు తదితరులు 83 రెవెన్యూ సర్వేనెంబర్ మోఖాపై ఉన్న రైతుల నుండి వివరాలు సేకరిస్తూ రికార్డులను, గ్రామ రెవెన్యూ నక్షను పరిశీలించారని గుర్తు చేశారు. 83 రెవెన్యూ సర్వేనెంబర్ లో గల 1398 ఎకరాల 10 గుంటల పోరంబోకు భూమిలో గత సుమారు 70 ఏళ్ల నుంచి మోఖా మీద ఉంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమ కుటుంబాలకు ఈ భూమే పెద్ద దిక్కు అని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ భూమి విషయంలో రెవెన్యూ , అటవీశాఖాల మధ్య సరిహద్దు అంశం తలెత్తడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు వాపోయారు. గతంలో అనేక పర్యాయాలు సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నట్లు వెల్లడించారు. రాయవరం శివారు లో 211 సర్వేనెంబర్లు ఉండాగా అందులో 3170 ఎకరాల పైతాలుకు రెవెన్యూ భూమి ఎన్నో ఏళ్లుగా నమోదై ఉందని అందులోనే 83 సర్వే నెంబర్ భూమి ఉందని రెవెన్యూ భూమి స్పష్టత ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సుదీర్ఘ కాలం పాటు నలుగుతున్న భూ వివాదంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొనివచ్చి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నా ఫారెస్ట్ అధికారులు సహరిస్తే ఇన్నేళ్ల తమ కల నెరవేరబోతుందని ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు, మునిసిపల్ కమీషనర్ లతో పనుల పురోగతిపై మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 6,200 మందికి మంజూరు ఉత్తర్వులు అందించడం జరిగిందని, ఇప్పటి వరకు చాలా మంది లబ్ధిదారులు మార్కౌట్ చేసుకోలేదన్నారు. వివిధ కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల ఆఫ్ లో అట్టి వారి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రాకముందే మర్కౌట్ చేసుకున్నట్లయితే అట్టి పనులకు కోడ్ వర్తించదని తెలుపుతూ, ప్రస్తుతం వర్షాలు కూడా తగ్గు ముఖం పట్టాయని,



అవసరమైన ఇసుక కూడా అందుబాటులోకి వచ్చినందున రెండు రోజులలో మార్క్ అవుట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన పూర్తి వివరాలను ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఆప్ లో నమోదు చేయాలన్నారు. ఆప్ లో నమోదు చేసే పద్ధతిని కలెక్టర్ స్వయంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అన్ని గ్రామపంచాయతీ లలో గ్రామ కార్యదర్శులతో, మున్సిపాలిటీలలో వార్డ్ ఆఫీసర్‌లతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నరసింగరావు, హౌజింగ్ పిడి శ్రీనివాస్ రావు, డిపిఓ నగేంద్రం, అన్ని మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బంద్‌కు బిజెపి సంపూర్ణ మద్దతు

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్



**బాలానగర్ సూర్యన్యూస్:** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, బీసీ ఐకాస పిలుపునిచ్చిన ఈ నెల 18వ తేదీ బంద్‌కు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ స్పష్టం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా సాధించాల్సిన అంశాన్ని రాష్ట్ర శాసనసభలో చర్చించి, ఆ నెపాన్ని ఇతరులపైకి తోసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం కేవలం మూర?త్వం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా, విద్య, ఉపాధి, అసెంబ్లీ , పార్లమెంట్ కాంట్రాక్టులు వంటి అన్ని రంగాల్లోనూ బీసీలకు దక్కాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో ఈ వాటా లభిస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు మేలు జరుగుతుందని బాలవర్ధన్ గౌడ్ ఆశాభవం వ్యక్తం చేశారు.

## మంచి స్పర్శ చెడు స్పర్శలపై పిల్లలకు అవగాహన పెంపొందించాలి

### - వి. రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్




**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** బాల బాలికలు మంచి స్పర్శ చెడు స్పర్శలను గుర్తించే లాగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన పెంపొందించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి మండలం శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛభారత్‌ను పాటించాలని విద్యార్థులకు అర్థమయ్యేలా ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్‌కు మండల బీజేపీ పార్టీ పూర్తి మద్దతు



**రేవల్లి సూర్య :** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం తెలంగాణలో స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చెయ్యాలని 18 వ తారీకు బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్ కి రేవల్లి మండల బిజెపి పార్టీ శాఖ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మండల బీజేపీ పార్టీ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఉన్న ఈకాంగ్రెస్ ప్రభుత్వం బీసీసమాజ ప్రజలయొక్క న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాలన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి బీసీలను మభ్యపెట్టకుండా వెంటనే 42 శాతం రిజర్వేషన్లను కల్పించి, స్థానిక ఎన్నికలను నిర్వహించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని మండల బీజేపీ పార్టీ కార్యవర్గం గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కరాటే విద్యార్థుల ప్రతిభ



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల విద్యార్థులు వనపర్తి జిల్లా కేంద్రంలో స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా కరాటే ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలికలు బాలురు విభాగంలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు మాస్టర్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఉమ్మడి జిల్లాకు ఎంపికైన విద్యార్థులను ఎస్ జి ఎఫ్ సెక్రటరీ బి కుమార్ వనపర్తి జిల్లా స్కూల్స్ కరాటే అసోసియేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా ట్రెజర్ అబ్దుల్ నబి విజయకుమార్ శేఖర్ శివ సురేందర్ రాము శ్రీనివాసులు మహేష్ నవాజ్ డెవిల్ రాజు జయరామ్ నిఖిల్ యాదవ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించాలి

### - కలెక్టర్ ఆదర్శ సురభి, డిసిసిబి చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** ఖరీఫ్ 2025-26 సీజన్లో ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం ఉన్న నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించే విధంగా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025-26 సీజన్ కొనుగోళ్లకు సంబంధించిసన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడంపై ఎంఏఓలకు, ఏఈఓలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు కలిగిన నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరించే విధంగా ఇన్చార్జిలకు సోమ, మంగళవారాల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి పీపీసీ ఇన్చార్జికి తప్పనిసరిగా ధాన్యం కొనుగోళ్లపై మంచి అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశించిన తేమశాతం ఉండేలా, తాలు లేకుండా ధాన్యం ఉండేలా వారికి సూచనలు చేయాలన్నారు. గత సీజన్ లో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల నుంచి కొంత ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్న కలెక్టర్ ఈసారి ఆ పరిస్థితులు తీసుకురావద్దని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశించారు. తప్పనిసరిగా నిర్దేశించిన వాహనాలు వరిధాన్యం తరలింపు నాకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పీపీసీలకి ఏ మిల్లును కేటాయించడం జరుగుతుందో అదే మిల్లుకి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. ఈ విషయంలో మిల్లర్లు కూడా కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మిల్లర్లు రైతులకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు రానీయకుండా జాగ్రత్త పడాలన్నారు. ధాన్యం మిల్లుకి వచ్చిన వెంటనే ట్రక్ షీట్లను వాట్సాప్ ద్వారా పంపి రైతులకు వెంటనే నగదు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మిల్లర్లకు ఏవైనా సమస్యలు తెలియజేస్తే పరిష్కార మార్గం చూపించడానికి కృషి చేస్తామని చెప్పారు. డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ఈ సీజన్లో వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, క్లీనర్లు సరిపడినన్ని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు కోరారు. సీజన్లో వరి ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి సి ఓ రాణి, డిటిఓ మానస, డి ఎం ఓ స్వరణ్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, పాక్స్ సీఈవోలు, ఎంఏవోలు, ఏఈవోలు, ఐకెపి ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో. గురువారం పెబ్బేరు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రోజా. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ .మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ వెయ్యడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21, సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే.బాలకార్మిక చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అలాగే బాల్యవివాహాలు చేసిన కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని, పెళ్లిలో పాల్గొన్న మత పెద్దలపై మరియు సంబంధికుల మీద కేసులు అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు, మండలోని అన్ని గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు వేయడం జరిగింది, ఎక్కడైనా అనాథగా బాలబాలికలు ఉన్నట్లు గుర్తించిన బాల్యవివాహాలు చేస్తున్నట్లు ప్రోత్సహిం చినా వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని, అన్నారు ఎవరరైనా చిన్నారుల పట్ల చట్టవ్యతిరేకమైన పనులు చేయిస్తున్నట్లు భావిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్-1098,లేదా పోలీస్ 100 లేదా సంబంధించిన అధికారులకు తెలియచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ సోషల్ మోబిలిజర్ ముబీన్ ఎంఈఓ జయరాములు, ఎస్సై టు దివ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ నారాయనమ్మ, మెడికల్ ఆఫీసర్ ప్రవలిక, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ గురుకులాల్లో 81 ఖాళీ సీట్ల భర్తీ

### - దరఖాస్తుకు అక్టోబర్ 23 తుది గడువు

### - 5 నుండి 9వ తరగతి వరకు ఖాళీలు : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీచేస్తున్నట్లు, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి నేడొక ప్రకటనలో తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బాలురు, బాలికల పాఠశాలల్లో కలిపి మొత్తం 81 సీట్లు ఖాళీగా మిగిలి ఉన్నాయని తెలిపారు. మదనాపురం, వీపనగండ్ల మండలాల్లోని బాలుర పాఠశాలల్లో, అదేవిధంగా బాలికలకు సంబంధించి కొత్తకోట, గోపాల్పేట, పెద్దమందడి మండలాల్లోని పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ మిగిలిన ఖాళీల భర్తీ కోసం టీజీ సీఈటి ప్రవేశ పరీక్షలు అర్హత పొందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాత తదుపరి ఇంకా మిగిలిన ఖాళీలు ఉంటే పరీక్ష రాయనటువంటి విద్యార్థులను డ్రా పద్ధతిలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్ లోని హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులు చేసుకోవచ్చు అర్హత గల విద్యార్థులు అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా కలెక్టరేట్ ( ఐ డి ఓసి) కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్ నందు సంప్రదించి ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుతో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టీజీ సీఈటి సెట్ హాల్ టికెట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు వెంట జతపరిచి ఇవ్వాలని తెలియజేశారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫోన్ ద్వారా త్వరలో సమాచారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. మదనపురం, వీపనగండ్ల మండలాల బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఖాళీలు ఐదో తరగతిలో ఎస్సీ కేటగిరి 3, ఎస్టీ 1, బీసీ 2, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 9 ఖాళీలు ఉన్నాయి. ఆరో తరగతిలో ఎస్సీ కేటగిరి 7, ఎస్టీ 1, బీసీ 1, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 12 ఖాళీలు ఉన్నాయి. ఏడో తరగతి లో ఎస్సీ కేటగిరి 1, మైనారిటీ 1 మొత్తం 2 ఖాళీలు ఉన్నాయి. 8వ తరగతి లో ఎస్సీ కేటగిరి 7, ఎస్టీ 1, మైనారిటీ 1 మొత్తం 9 ఖాళీలు ఉన్నాయి. 9వ తరగతిలో ఎస్సీ కేటగిరి 9, ఎస్టీ 2, బీసీ 1, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 15 ఖాళీలు ఉన్నాయి. గోపాలపేట, కొత్తకోట, పెద్దమందడిమండలాల బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఖాళీలు ఐదో తరగతిలో ఎస్సీ కేటగిరి 4, ఓసీ 1, మైనారిటీ 1 మొత్తం 6 ఖాళీలు ఉన్నాయి. ఆరో తరగతిలో ఎస్సీ కేటగిరి 4, ఎస్టీ 1, ఓసీ 3, మొత్తం 8 ఖాళీలు ఉన్నాయి. ఏడో తరగతి లో ఓసీ 1, మైనారిటీ 1 మొత్తం 2 ఖాళీలు ఉన్నాయి. 8వ తరగతి లో ఎస్సీ కేటగిరి 6, ఎస్టీ 1, బీసీ 4, ఓసీ 2, మైనారిటీ 1 మొత్తం 14 ఖాళీలు ఉన్నాయి. 9వ తరగతిలో ఎస్సీ కేటగిరి 2, బీసీ 2, మొత్తం 4 ఖాళీలు ఉన్నాయి.

## 19న యోగ సబ్ జూనియర్స్ జట్ల ఎంపికలు

**పాలమూరు సూర్య న్యూస్:** ఈనెల 19న ఉమ్మడి జిల్లా యోగాసనా క్రీడ సబ్ జూనియర్స్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్టు మహబూబ్ నగర్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే.రాములు ఆర్. బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా యోగాసనా సబ్ జూనియర్స్ బాలబాలికల జట్ల ఎంపికలు నిర్వహించనున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. 8 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు మధ్య ఉన్న బాల బాలికలు సంబంధిత పాఠశాల, కళాశాలలో బోనఫైడ్ సర్టిఫికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరు కావాల్సి ఉంటుందని, వివరాలకు 9440292044 నెంబర్ను సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు. ఒక పాఠశాల నుండి వయసువారిగా 5 గురు మాత్రమే హాజరు ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిపిఆర్ అవగవన సదస్సు



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మరియు కళాశాల అధ్యాపకుల సమక్షంలో నారాయణపేట జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది కోఆర్డినేటర్ రాఘవేందర్ , ధన్వాడ మండల ఈఎంటి సబ్బంది భరత్ సహకారంతో విద్యార్థులందరికీ సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం నిత్యజీవితంలో ఎదురు అవుతున్న గుండెకి సంబంధించిన సమస్యలను ఎదుర్కోవటానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మే నెల నుండి ఇప్పటివరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే కూలీలకు వేతనాలు విడుదల చేయాలని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి, క్షేత్రస్థాయిలో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండు వేసవిలో సైతం కష్టపడి పనిచేసిన కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం. ప్రభుత్వాలు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి జీవనం ఎలా సాగుతుందో ఆలోచించాలి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని, అనేక గ్రామాల్లో కూలీలు వేతనాల కోసం ఎదురుచూస్తూ పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ కూలీ కేవలం రూ.250 నుండి రూ.300 మాత్రమే వస్తుందని, రూ.600 కూడా రావడంలేదని తెలిపారు. తక్షణమే ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని మహేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మీదిగేరి తాయప్ప, పూజారి నరసింహ, కేశవులు తోపాటు పలువురు కూలీలు పాల్గొన్నారు.

## జాదరావుపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**మద్దూరు సూర్య న్యూస్ :** మండలం జాదవరావు పల్లి గ్రామంలో గురు వారం ఓఎమ్ఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జోగిని, దళిత, ఒంటరి మహిళలకు సిజినల్, దీర్ఘకాలిక వ్యాధులు, రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు. జోగిని మహిళలు, దళిత, ఒంటరి మహిళలు చికిత్సలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ పృథ్వీ, జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ, మండల కో ఆర్డినేటర్ కృష్ణ, హెల్త్ వర్కర్లు లాలమ్మ, స్వాతి, ఏ ఎన్ ఎం రాజేశ్వరి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డిపల్లిలో సమగ్ర వ్యవసాయంపై అవగాహన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో పాలెం వ్యవసాయ కళాశాల రావేపు విద్యార్థులు రైతులకు సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పించారు, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన కోళ్ల పెంపకం, పశుపోషణ, చేపల పెంపకం, తదితరాలు చేపట్టి అధిక దిగుబడులతో ఆర్థికంగా లాభాలు పొందవచ్చని రైతులకు వివరించి అవగాహన చేశారు, ఈ సందర్భంగా రావేపు విద్యార్థులు కే. మౌనిక, బి. చైతన్య, సి. స్వర్ణలత, శ్రావణి, కీర్తన, నారాయణమ్మ, రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పియు 4వ స్నాతకోత్సవ వేడుక

- ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- ప్రముక పారిశ్రామిక వేత్త ఎంఎస్ఎన్ రెడ్డి
- ఎంఎస్ఎన్ రెడ్డికి డాక్టరేట్ పట్టా అందజేత
- మొత్తం 75 బంగారు పథకాలు 12పి హెచ్డీ పట్టాలు అందజేత





**మహబూబ్‌నగర్ సూర్య పియూన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలో గురువారం నాలుగవ స్నాతకోత్సవ వేడుకలు విశ్వవిద్యా లయ లైబ్రరీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, అధికారులు, పట్టభద్రులు పెద్ద ఎత్తున హాజరై, విశ్వవిద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించగా, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎం ఎస్ ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. మన్నె సత్యనారా యణ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసం ఇచ్చారు. పియు ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు,ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, డీన్స్ ఆఫ్ ఫ్యాకల్టీస్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఛాన్సలర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,స్నాతకోత్సవం అనేది కేవలం పట్టాల ప్రదాన వేడుక మాత్రమే కాదు ఇది విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సేవ, తల్లిదండ్రుల త్యాగాలను స్మరించుకునే పవిత్ర సందర్భం అని పేర్కొన్నారు. విద్య యొక్క అసలు లక్ష్యం ఉద్యోగం సాధించడం మాత్రమే కాదని, అది వ్యక్తిత్వాన్ని, విలువలను, జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అని చెప్పారు. జ్ఞానం ఒక్కటే విముక్తినిస్తుంది అన్నారు.12 పి హెచ్డీ పట్టాలు, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ,బిజినెస్ మానేజ్మెంట్, కామర్స్, పిజి, యూజీ,బి ఎడ్, పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 75 బంగారు పథకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ధైర్యం, వినయం, సేవాభావంతో సమాజానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.పాలమూరు విశ్వవిద్యాల యం తక్కువ కాలంలోనే విద్యా, మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయ మైన పురోగతిని సాధించిందని ఆయన అభినందించారు. పీఎం%-%ఉష, మెరు (కంపోనెంట్) పథకం కింద రూ.100 కోట్లు మంజూరైనందుకు రాష్ట్ర ఉన్నత విద్యకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ పట్ల యువతలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వ 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి అని పిలుపునిచ్చారు. జ్ఞానం మరియు సేవకు పాలమూరు విశ్వవిద్యాలయం ఒక దీపస్తంభంలా నిలవాలని ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మఅన్నారు. డా మన్నె శ్రీనివాస్ రెడ్డికి డిగ్రీ ఆఫ్ సైన్స్ లో పియు నుండిగౌరవ డాక్టరేట్ పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అందజేశారు. డా. మన్నె సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,ఈ నేల పుట్టిన బిడ్డగా పాలమూరు విశ్వవిద్యాలయం వేదికపై మాట్లాడటం నాకు గొప్ప గౌరవంగా ఉందన్నారు. ఒకప్పుడు వలసల కోసం పేరుగాంచిన పాలమూరు, ఇప్పుడు విద్య,ఆరోగ్యం, పరిశ్రమలరంగాల్లో అభివృద్ధి సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ. విజయం కేవలం వ్యక్తిగత పురోగతితో కాదు సమాజానికి తిరిగి ఇచ్చే సేవతో కొలవాలి. విద్యార్థులు పాలమూరు విశ్వవిద్యాలయానికి బ్రాండ్ అంబాసిడర్లు. నిజాయితీ, కరుణ, ధైర్యం మీ జీవిత సూత్రాలు కావాలి అని ప్రేరేపించారు.ఆయన విద్యార్థులు సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలతో పాటు మానవతా విలువలు, నైతికత మరియు సేవా దృక్పథంను కలగలిపి దేశఅభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. డా.రెడ్డి ఎన్ఈపి %-%2020 మార్గదర్శ కాల అమలుతో ఉన్నత విద్యలో వస్తున్న సానుకూల మార్పులను ప్రస్తావిస్తూ, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్టార్ట్-అప్ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా భారతదేశం గ్లోబల్ నాలెడ్జ్ లీడర్‌గా అవతరించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. వీసీ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో విద్య, పరిశోధన, మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించామని తెలిపారు. ప్రస్తుతం ఐదు క్యాంపస్ కళాశాలలు, మూడు పీజీ సెంటర్లు, 24 కోర్సులు కొనసాగుతున్నాయని, ఇంజనీరింగ్ కళాశాల, లాకళాశాల, కొత్త హాస్టళ్లు, పరిశోధన కేంద్రాలు వంటి ప్రాజెక్టులు పిఎంఉషా పథకం కింద వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు 121 మంది పరిశోధక విద్యార్థులు ప్రవేశం పొందారని, ఈ సంవత్సరం 12 మంది డాక్టరేట్ పట్టాలు, 83 గోల్డ్ మెడల్స్ మరియు విద్యా పురస్కారాలు ప్రదానం చేయబడుతున్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్, క్రీడా, పర్యావరణ, సాంస్కృతిక బై రంగాల్లో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. పాలమూరు విశ్వవిద్యా లయం తెలంగాణలో అత్యంత వేగంగా ఎదుగుతున్న విద్యాసంస్థలలో ఒకటిగా నిలుస్తోంది అని గర్వంగా ప్రకటించారు. గౌరవ డాక్టరేట్ ప్రదానం-ఫార్మా రంగంలో విశిష్ట సేవలు, పరిశోధన, ఉపాధి అవకాశాల సృష్టి, మరియు సామాజిక సేవలలో విశేష కృషి చేసినందుకు డా. మన్నె సత్యనారాయణ రెడ్డికి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ హానరీస్ కాసా ప్రదానం చేసింది. ఈ సందర్భంగా డాక్టరేట్ ,స్కాలర్స్, గోల్డ్ మెడలిస్ట్లు, మెరిట్ విద్యార్థులు, పట్టభద్రులకు పట్టాలు, పతకాలు అందజేశారు. వేదికపై ఛాన్సలర్ ఉపకులపతి గారు, ప్రధాన అతిథి గారు, రిజిస్ట్రార్ కలిసి పట్టాభిషేకాలు నిర్వహించారు.విద్యార్థులు మానవతా విలువలతో నడుస్తూ సమాజంలో వెలుగులు నింపాలని పియూ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలక్టర్ విజయేందిరా బోయి, జిల్లా ఎస్పీ జానకి, ఎంఎల్ఎవై శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి, పూర్వ వీసీలు, రిజిస్ట్రార్లు, పియు సిబ్బంది పాల్గొన్నారు.

# అయిజలో తక్షణమే ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలి

## - బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో తక్షణమే మినీ ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, నాయకులు మరియు విద్యార్థులతో కలిసి ధర్నా చేయడం జరిగింది అనంతరం రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ బస్టాండ్ నుండి ప్రతిరోజు దాదాపు 150కు పైగా బస్సులు రాకపోకలు చేస్తున్నప్పటికీ, ఇక్కడి పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్టాండ్ కేవలం అద్దె ల ద్వారా సంవత్సరానికి డిసెంబర్ నెల నుండి దాదాపుగా కోటి రూపాయలకు పైగా ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. బస్టాండ్‌లో కేవలం 5 ప్లాట్‌ఫారమ్‌లు మాత్రమే ఉండటంతో తీవ్రమైన రద్దీ ఏర్పడుతుందని, వాటిని పెంచడంతో పాటు సీసీ రోడ్డు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు, టాయిలెట్ సౌకర్యాలు, మరియు ప్రయాణికుల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే అయిజ మండలంలోని విద్యార్థులు గత నాలుగు సంవత్సరాలుగా సింధనూర్, మాన్ దొడ్డి, తూముకుంట, గట్టు రూట్లలో బస్సులు లేకపోవడం వల్ల చదువులో తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువుకు దూరం అవుతున్నారు అని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై బీజేపీ సంఘీభావం ప్రకటించిందని కూడా పేర్కొన్నారు. అయిజలో మినీ ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో అయిజ అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉందని, ఇది ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయిజ బస్టాండ్ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు బస్సులు నడుస్తున్నప్పటికీ, ఎండ వానల నుంచి ప్రయాణికులకు తలదాచుకునే సదుపాయం కూడా లేని దుస్థితి ఉందని అన్నారు. తక్షణమే అయిజ లో మినీ బస్సుడిపో ఏర్పాటు చేయాలి. బస్టాండ్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలి. ఉన్న ఫ్లోట్ఫార్మ్లు తొలగించి నూతనంగా జిల్లా కేద్రం లో ఏవిదంగా ఉందొ అదే విధంగా నిర్మించాలి. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అన్ని రూట్స్ లో బస్సులు తక్షణమే నడుపాలి ప్రయాణికుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ఈ కార్యక్రమానికి అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య చారి, ఖుషీ, రవి గౌడ్, నర్సింహో, దవలప్ప గౌడ్, తిమ్మప్ప గౌడ్, ప్రకాష్ గౌడ్ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కందూరులో అక్రమ మైనింగ్‌ను ఆపండి



**అడ్డాకుల, సూర్యన్యూస్:** అడ్డాకుల మండల పరిధి లోని కందూరు లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే ఆపాలని భారతీయ జనతా పార్టీ అడ్డాకుల మండల శాఖ పాత్రికేయులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కందూరు రామలింగేశ్వర స్వామి టెంపుల్ దగ్గర అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ పైన టెంపుల్ ఈవో టెంపుల్ చైర్మన్, టెంపుల్ కమిటీ ల పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ మైనింగ్ గత ఆగస్టు నుండి మూడు నెలలుగా టెంపుల్ అభివృద్ధి పేరుతో దేవాలయం ఆవరణంలో బ్లాస్టింగ్లు నిర్వహిస్తూ కొండను పగలగొట్టి ప్రతి రోజు సుమారుగా 15 ట్రాక్టర్ల రాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఈవో, చైర్మన్ గాని, కమిటీ గాని ఎవరు చర్యలు తీసుకోకపోగా సుమారుగా కోటి యాభై లక్షల రాయి అమ్ముకున్నట్లు తెలుస్తుంది అదేవిధంగా పురాతన విగ్రహాలు ఉన్నటువంటి బండరాళ్లను సహితం పగలగొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు .అక్రమ మైనింగ్ ను ఆపి వీరి పైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ మైనింగ్ ఇలాగే కొనసాగితే బీ జే పీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. దీనికి బాధ్యులైన అధికారులందరినీ సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గట్టు మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, కారెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మందడి అశోక్ రెడ్డి, ధర్మారెడ్డి, జంగం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు
## జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు



**గోపాలపేట సూర్య :** పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆర్ఎంపి పిఎంపి డాక్టర్లకు హెచ్చరించారు గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో గోపాల్పేట రేవల్లి ఏదుల మండలాల ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అధిక డోస్ మందులు ఇవ్వవద్దని కేవలం ప్రథమ చికిత్స మాత్రమే ఇవ్వాలని సూచించారు గోపాల్పేట నుండి వనపర్తి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పైన వాడిన సూదులు ఇంజక్షన్లు గుల్కోస్ బాటిల్స్ పారవేశారని ఎవరు ఈ పని చేశారని వివరణ అడిగి తెలుసుకున్నారు అలా వేయడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయని తెలిపారు ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్లతోపాటు మందుల షాపు యజమానులకు ల్యాబ్ యజమానులకు పలు సూచనలు చేశారు అదేవిధంగా సిపిఆర్ పై అవగాహన కలిగించారు మానవ ఆకారంలో ఉన్న ప్లాస్టిక్ బొమ్మను చూపుతూ సిపిఆర్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీదేవి మండల వైద్యాధికారి చాంద్ పాషా వైద్య సిబ్బంది రవికుమార్ అశోక్ ఆర్ఎంపి పిఎంపీల జిల్లా అధ్యక్షులు ఆనందు రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు కృపాకర్ రెడ్డి మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జన్మదిన సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి పార్టీ నాయకులు శాలువా, పూలమాల, జ్ఞాపికలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు నెలకొల్పడా నికి ఎల్లప్పుడూ తమ సహకా రం ఉంటుందని తెలియజేశా రు. వినీత్ జిల్లాకు ఎస్పీ గా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుం టున్న శ్రద్ధను కొనియాడా రు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు ,మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్ , మాజీ ఎంపీటీసీ పేరపళ్ళ శంకర్ మాజీ కౌన్సిలరులు సతీష్ , మారుతి, వినోద్ వెంకటప్ప గారు, కార్తీక్ తిమ్మప్ప పాల్గొన్నారు.

# ఐజ మండల కేంద్రంలో కాలేజీ వసతి గృహాలను మరియు డిగ్రీ కాలేజీ ని మంజూరు చేయాలి

### - బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

**ఐజ సూర్య న్యూస్ :** విద్యార్థులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునేటువంటి వారికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించలేని దుర్భరమైన పరిస్థితిలో ఉండడం రేవంత్ రెడ్డి సర్కార్ కు సిగ్గుచేటు అని పల్లయ్య అన్నారు. అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీ ల విద్యార్థులు అందరు కలిసి బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాయచూరు చౌరస్తా, తెలంగాణ చౌరస్తా ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులు అందరూ కలిసి నిరసన ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చలో ఐజ ఎమ్మార్వో ఆఫీస్ నిరసన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ ఐజ మండల కేంద్రంలో 9 కాలేజీలు ఉన్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం వెయ్యి మందికి పైగా విద్యార్థులు కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు . కానీ ఇక్కడ ఇంతవరకు డిగ్రీ కాలేజ్ గాని మరియు విద్యార్థులకు కాలేజీ వసతి గృహాలు లేకపోవడం చాలా బాధాకరం దురదృష్టకరమైన పరిస్థితి. కాలేజీ వసతి గృహాలు లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ను మధ్యలోనే ఆపేస్తున్నారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రంకి రావాలంటే సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడం కూడా చాలా ఇబ్బందికరం. అదే కాలేజీ వసతి గృహాలు ఇక్కడ ఉంటే ఆ విద్యార్థి చక్కగా చదంవుకోవడానికి ఆస్కారం ఉంటుంది. అదే విధంగా ఈ మండలానికి దాదాపు 70 గ్రామాల అనుబంధం ఉన్నది కానీ ఇక్కడ ఇంతవరకు డిగ్రీ కాలేజీ లేదు కాబట్టి డిగ్రీ కాలేజ్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. పలుమార్లు జిల్లా కలెక్టర్ కి కూడా విన్నవించడం ఇక్కడ తక్షణమే వసతిగృహాలను మరియు డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. కానీ ఇంతవరకు స్పందన లేదు అందుకే ఈరోజు విద్యార్థుల తరఫున నిరసనలు చేపట్టి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో తక్షణమే కచ్చితంగా వసతి గృహాలను మరియు డిగ్రీ కాలేజ్ ని ఏర్పాటు చేయాలి లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూసుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసి గౌడు, రాజు, అశోక్ గౌడ్, రామాంజనేయులు, ప్రవీణ్ ఆదికేశవ్, నరేష్, రమేష్, నరసింహ, నేత్ర మరియు విద్యార్థులు దాదాపు 600 మంది పైగా పాల్గొన్నారు.






# తనిఖీ బాధ్యతలను అప్పగించడంపై ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో హర్షం

**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** పాఠశాలల తనిఖీ బాధ్యత ను పగించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ అమరచింత మండలాలలో సభ్యత్వ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వనపర్తి జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు రంగస్వామి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక కార్యదర్శి మన్య నాయక్ పాల్గొనడం జరిగింది. ఇట్టి సభ్యత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పావనం చంద్రశేఖర్ హాజరు కావడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక



పాఠశాల పర్యవేక్షణ బాధ్యతలను పిఎస్ హెచ్ఎం లకు మరియు ఎస్జీటీలకు అప్పగించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ బ్యాడ్జీలు ధరించి హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# కొండ్రంపల్లి గ్రామం బీటి రోడ్డు పనులు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం

### - నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్

**ధన్వాడ సూర్యన్యూస్:** మండలపరిధిలోని కోండ్రోన్ పల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులు చేపట్టాలంటూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి కొండ్రంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు అటు విద్యార్థులు గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు పలుసార్లు మండల స్థాయి. జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చేపట్టడం లేదని ఆయన విమర్శించారు. లాల్కోటక్రాస్ రోడ్డు నుండి పూసలపాడు కొండ్రంపల్లి కోటూరు గ్రామాలకు వెళ్లే రహదారి కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రంపల్లి బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో కొండ్రంపల్లి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా బందు కావడం జరిగిందని ఆయన వివరించారు. అటు మూడు గ్రామాల రైతులకు ప్రజలకు విద్యార్థులకు రాకపోక సౌకర్యాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొండ్రంపల్లి లాల్కోట పూసలపాడు వెళ్లే బీటీ రోడ్డు పనులు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను




అడ్డుకుంటామన్నారు. పలుసార్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఈ రోడ్డు విషయంపై విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రంపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై జిల్లాస్థాయి అధికారులు స్పందించకపోతే. మూడు గ్రామాల రైతుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో కొండ్రంపల్లి గ్రామస్తులు గ్రామం మాజీ సర్పంచ్ నర్సింలు, బాలరాజు, శాంతన్న, అబ్దుల్ హమీద్, మోహన్ రాజు, రామప్ప, పద్మా రెడ్డి, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట కేసులను చేదించిన ఏఎస్సైలను అభినందించిన ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్

**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశం భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి. ఈ శిక్షణలో ఏఎస్సైలు విధుల్లో సమర్థత, న్యాయపరమైన దృక్పథం, ప్రజా సేవలో బాధ్యతలపై విస్తృతంగా అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏఎస్సైలు పోలీసు వ్యవస్థలో కీలక స్తంభాలు. మీ నిబద్ధత, సమయపాలన, నిజాయితీ పోలీస్టేషన్ సమర్థతను నిర్ణయిస్తాయని. ప్రజలతో మృదువుగా, పారదర్శకంగా వ్యవహరించి న్యాయ విశ్వాసాన్ని మరింత బలపరచి కేసుల దర్యాప్తులో వేగం, నిష్పాక్షికత, సాక్ష్యాధారాల ఆధారిత దృష్టి ఉంచి ఏఎస్ఐ క్రైమ్ రిజిస్టర్, %ఖీ×=%లు, పంచనామాలు, సాక్షుల విచారణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించి. స్టేషన్ పరిపాలనలో ఎస్సైకి సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో సమన్వయాన్ని పెంపొందించుకొని కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి కేసులను పరిష్కరించి ప్రజల భద్రత, న్యాయసేవలో మీరు ఆదర్శంగా నిలువాలని కఠినమైన కేసులను సవాలుగా స్వీకరించి, చాకచక్యంగా వరిష్కరించిన,వారి కృషి, విశ్లేషణా సామర్థ్యం, నిబద్ధత పోలీసు శాఖకు గర్వకారణం,''అని ప్రశంసించారు. అంతేకాదు, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే విధుల్లో సమర్థత పెరుగుతుంది. నిత్యవ్యాయామం, సమతుల ఆహారం, సానుకూల దృక్పథంతో సేవను కొనసాగించండి," అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వాచ్మెన్ గా పనిచేస్తున్న కరీం అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్%ఈ% విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్, దున్న సురేష్, ఎముక మహేష్, పెరుమళ్ళ శ్రీశైలం, పోతరపల్లి నవీన్, రాస్కె శివ తదితరులు ఉన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..?



**రాజోలి సూర్య న్యూస్:** అరెస్టులతో ఐకెపి వివోఏ (గ్రామ సంఘం సహాయకులు)ల ధర్నాను ఆపలేరని రాజోలి మండల వివోఏల అధ్యక్షుడు రేపల్లె రాజేష్ అన్నారు. టిజి ఐకెపి, వివోఏ ఆధ్వర్యంలో వివోఏల డిమాండ్ల సాధనకై హైదరాబాద్ లోని సెర్ప్ కార్యాలయం ముట్టడికి వెళుతున్న మండలం లోని పలు గ్రామాల వివోఏ లను ముందస్తుగా అరెస్టు చేసి రాజోలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్టేషన్ కు తరలించిన వారిలో.. సుధీర్, శేకర్, హన్మంతు, రజియా బేగం, కృష్ణయ్య ఉన్నారు.

## టపాసుల విక్రయదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో టపాసులు విక్రయించే వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో అలాగే వివాదాస్పద స్థలాలలో ఏర్పాటు చేయరాదన్నారు. సంబంధిత తహసీల్దార్, ఫైర్ విభాగం, పోలీసు శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించవలసిందిగా సూచించారు. లైసెన్స్ గడువు ముగిసిన వారు ముందస్తుగా పర్మిషన్/రిన్యువల్ తీసుకొని మాత్రమే టపాసుల విక్రయం కొనసాగించాలన్నారు, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు కూడా భద్రతా నియమాలు పాటిస్తూ, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ను కలిసిన ఫారెస్ట్ అధికారి




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఇటీవల నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ను గురువారం నారాయణపేట ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి ఐ ఎఫ్ ఎస్ జిల్లా ఎస్పీని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి ఎస్పీ పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## "జోరుగా మొక్కజొన్న నూర్పిడి"



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలలో"జోరుగా మొక్కజొన్న పంట కోత,నూర్పిడి ప్రక్రియ వేగంగా జరుగుతోంది.మండల వ్యాప్తంగా దాదాపు 15వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేసినట్లు,ఒక్క ఎకరాకు దాదాపు15నుంచి16 క్వింటాల దిగుబడి రావచ్చని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**మాగనూర్ సూర్య న్యూస్ :** మాగనూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు సందర్శించారు. కార్యాలయానికి అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పలు సూచనలు సలహాలు సూచించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ , యం ఆర్ ఐ బాలరాజ్, ఏ ఆర్ ఐ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విహెచ్ పి,భజరంగ్ దళ్ కార్యకర్తలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జన్మదిన సందర్భంగా నారాయణ పేట విశ్వహిందూ పరిషత్ ఉత్సవ కమిటీ ,బజరంగ్దళ్, కార్యకర్తలు ఎస్పీ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది కార్యక్రమంలో శివకుమార్ ప్రవీణ్ తదితరులున్నారు.

## నేడు మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**దామరగిద్ద సూర్య న్యూస్ :** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బిఆర్ గావాయి పై అడ్వకేట్ రాకేష్ కిషోర్ దాడి చేయటం పట్ల నిరసనగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు దామరగిద్ద మండల కేంద్రం లో శుక్రవారం నిరసన తెలియ చేసి తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వాలని పిలుపు నిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంద నర్సింహ, జిల్లా ప్రధానకార్యదర్శి రవి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల ఇంచార్జ్ జీకే వెంకటప్ప, గోవింద, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక నుండి తలిస్తున్న 1100 లీటర్ల డీజిల్ పట్టివేత కేసు నమోదు -నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక రాష్ట్రం గురు మిట్కల్ నుండి అర్ధరాత్రి అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నారాయణపేటకు బొలెరో వాహనంలో డీజిల్ తరలిస్తుండగా నారాయణపేట ఎర్రగుట్ట వద్ద వాహనాల తనిఖీల్లో బొలెరో వాహనంలో ప్లాస్టిక్ డ్రమ్ములో 1100 లీటర్ డీజిల్ ను పేట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా. డ్రైవర్ ఎండి ఖాజా హుస్సేన్ తండ్రి అబ్దుల్ నబీ సాబ్, కోటకొండ గ్రామం, ఓనర్ కే చిన్నప్ప తండ్రి దస్తప్ప అభంగాపూర్ గ్రామం, కర్ణాటక నుండి అభంగాపూర్ కి డీజిల్ తెచ్చి ఎక్కువ రేట్ కు అమ్ముతున్నామని తెలిపినందున అట్టి వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఘనంగా గౌషభన్ మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో గౌషభన్ మహబూబ్ సుభాని ఉర్సు ఉత్సవాలు గురువారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని పలువురు భక్తులు పొట్టేళ్లతో గ్యారిమి చేసి దర్గా కు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు దర్గా మౌలానా మహమ్మద్ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా భగవంతుణ్ణి ప్రార్థించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు ,చిన్నారులు ఆనందంతో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**మద్దూరు సూర్య న్యూస్:** జడ్చర్లకు చెందిన కమ్మరి శేఖర్ ఒక సంవత్సరం నుండి తన కుటుంబంతో సహా మద్దూరు కి వచ్చి రవి పాత ఇనుప సామాన్ల దుకాణంలో పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు గురువారము ఉదయం 6 గంటలకు కాలకృత్యాలకు బయలుదేరి తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు ఉదయం 11 గంటలకు మద్దూరు సంఘం చెరువు చెరువులో పడి చనిపోయి నట్లు మృతుడు భార్య కమ్మరి లక్ష్మి తెలిపారు మృతునికి సొమ్మ రోగం ఉండటం వలన చెరువులో పడి చనిపోయినట్లు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రోడ్డు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రం నుండి రాయికోడ్ కు పోయే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు, రోడ్డుకు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ఉండడంవల్ల రహదారి వెంబడి అక్కడక్కడ యాక్సిడెంట్లు కావడం వల్ల రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ కు తెలుపడంతో వెంటనే స్పందించి ఈ యొక్క చెట్లను తొలగించడానికి జేసీబీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దగ్గర ఉండి పని చేయించారు. రాయికోడ్ గ్రామ ప్రజలు, ప్రయాణికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు, మీరు ఇలాంటి మంచి మంచి పనులు చేస్తూ నర్వ మండల కేంద్రన్ని అభివృద్ధి పథంలో నడపాలి అని కోరారు.

## గండీడ్ ఎంపీడీవో గా మంజుల బాధ్యతలు చేపట్టారు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం ఎంపీడీవో గా మంజుల గురువారం బాధ్యతలు చేపట్టారు. గద్వాల జిల్లా దారూర్ మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహించి గండీడ్ మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేస్తున్న హరిచంద్ర రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## ఎంఈడీలో గోల్డ్ మెడల్ సాధించిన నల్లమల విద్యార్థిని.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో మారుమూల ప్రాంతమైన నల్లమల నుండి విద్యార్థులు రాటుదేలుతున్నారు. పోటీ పరీక్షల్లో, చదువుల్లో రాణిస్తున్నారు. అచ్చంపేట పట్టణానికి చెందిన కపిలవాయి శ్వేత పాలమూరు యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ కు ఎంపికైంది. యూనివర్సిటీ స్థాయిలో వివిధ కోర్సులలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రకటిస్తారు. పాలమూరు విశ్వవిద్యాలయం ప్రకటించిన 2023 సంవత్సరానికి గానూ ఎంఈడీలో 82.25శాతం మార్కులు సాధించిన శ్వేతకు గోల్డ్ మెడల్ వరించింది. గురువారం మహబూబ్ నగర్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. శ్వేత ప్రస్తుతం పట్టణంలోని న్యూ ఎక్సిడ్ స్కూల్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తుంది. ఆమె గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల పలువురు విద్యావేత్తలు, స్కూల్ కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్ అభినందించారు.

## పత్తి చేనులో చిగురు ఆటల ఏర్పాటుతో అవగాహన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రాఘ్ రెడ్డి పల్లి గ్రామంలో పాలెం పత్తి పంటల తెగుళ్ల నివారణకు జిగురు అట్టలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన చేశారు, పత్తి పంటలో తెల్ల తేలు, ఆకు చిట్టెలు తదితర హానికరమైన కీటకాల నియంత్రణకై జిగురు అట్టల పద్దతి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు, రైతు శాస్త్ర కేంద్రం మార్గదర్శకత్వంలో 2025 బ్యాచ్ రావేపు విద్యార్థులు బి. చైతన్య, కే. మౌనిక , శ్రావణి, సి. స్వర్ణలత, కీర్తన, నారాయణమ్మ, రైతులు పాల్గొన్నారు,

సూర్య
www.suryaa.com
శుక్రవారం
17 అక్టోబరు 2025

## తెలంగాణ బందుకు అందరూ సహకరించాలి: బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్



**గండీడ్ మేజర్ న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ,విద్యా, ఉద్యోగ పరంగా అమలు చేసేదాకా ఉద్యమం కొనసాగించాలని బీసీ సంఘాలు ప్రకటించిన తెలంగాణ బందును ఈ నెల 18 శనివారం గండీడ్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బంధు కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి అందరూ తెలంగాణ బంధు కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

## సంపద సృష్టించే కార్మికునికి కనీస వేతనం కరువు

### - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



**పాలమూరు సూర్య న్యూస్ :** సంపద సృష్టించే కార్మికునికి కనీస వేతనం అమలు కావడం లేదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశం మొత్తంగా ఆయా రంగాల్లో 40 కోట్ల మంది కార్మికులు తమ శ్రమతో దేశ సంపదను సృష్టిస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన 26000 ఇవ్వాల్సి ఉన్న అమలు చేయకుండా నిలువునా మోసగిస్తున్నారని విమర్శించారు. ఈనెల 26 27వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ లో జరగనున్న తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐ దో మహాసభల సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు- కార్మికులకు పై ప్రభావం అంశంపై సిఐటియూ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, 12 గంటల పరిధినాన్ని 10 గంటలకు కుదించడం అందుకు నిదర్శనం అన్నారు. దేశ సంపదలో పాలుపంచుకుంటున్న కార్మికుల ఆత్మగౌరవం కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని,ప్రతి నెల జీతాలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని,రిటైర్డ్ అయిన ప్రతి కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న ఆశ వర్కర్ల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు కిళ్ళే. గోపాల్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, నాయకులు వీ.కురుమూర్తి చంద్రకాంత్,రాజ్ కుమార్, పద్మ పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

### నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు చేయాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంను వేగవంతంగా పూర్తి చేయడం అధికారులు, ప్రధాన బాధ్యత అని అన్నారు. గురువారం ఆయన తెలకపల్లి మండల కేంద్రంలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ స్కీం కింద జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు అనేది పేదల కలల ఇంటి పథకం. నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు కావాలి. ఎవరైనా అనర్హులు ఎంపికైతే వారిని జాబితా నుండి వెంటనే తొలగించాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయో, వాటిలో ఎన్ని పూర్తయ్యాయో, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా సాగాలని, మంజూరైన ఇళ్లు ప్రారంభించకుండా వదిలేస్తే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అర్హుడు త్వరగా గృహం పొందేలా అధికారులు కృషి చేయాలి. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనుల గురించి వివరించారు. కొన్ని ఇళ్లు వివిధ దశలో ఉన్నాయని, మరికొన్నింటిలో పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు ఇంజినీరింగ్ విభాగ అధికారులు ఈ తనిఖీలో పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తీర్చిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ త్రాగునీటి పైపులైన్ పగిలి గ్రామ ప్రజలు నీళ్లు లేక గత నాలుగు రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నారు .ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వాకిటి సత్యం తన సొంత ఖర్చులు తో రాత్రి పైపులైన్ బాగు చేయించి అజకులు గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి , ఉప్పరి జయచందర్ , వడ్ల బ్రాహ్మయ్య పాల్గొన్నారు.

## సాతాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

### - శివ రాజేశ్వరరావు ప్రత్యేక చొరు వతో బాధితులకు సీఎం సాయం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన ఈర్ల ఎల్లయ్యకు రూ.60,000, పుట్టపాగ కుర్మయ్యకు రూ.55,300 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరి పరిస్థితిని గమనించిన గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు శివ రాజేశ్వరరావు, ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వివరించారు. మంత్రి ఆ వివరాలను సీఎం రేవంత్ రెడ్డి గారికి తెలియజేయగా, తక్షణమే సాయం మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, గ్రామ యువ నాయకుడు శివ రాజేశ్వరరావు గారికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణరావు, మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు గోపాలరావు, జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, జీ. తిరుపతయ్య, ఎస్. ఆంజనేయులు, కుందేల నగేష్, కుస్మాకర్ రావు, కుమార్, కృష్ణ, బోయ రాజు, రవి, సాయిలు, రాముడు తదితరలు పాల్గొన్నారు.

## బీసీ బందుకు సహకరించండి - మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య



**జడ్చర్ల రూరల్ (మిడ్జిల్) సూర్య న్యూస్ :** రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించడం హర్షనియమని మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం పట్ల బీసీ వ్యతిరేకులు అనుసరిస్తున్న విధానాలకు కొన్ని రాజకీయ పక్షాలుకారికొన్ని రాజకీయ పక్షాలు పరోక్షంగా మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. స్వతంత్ర భారతంలో బీసీ జనాభా లెక్క జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం పట్ల కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. దీనిపై బీసీ సంఘాలు ఐక్య కార్యాచరణ ఏర్పాటు చేసి రాష్ట్ర బంద్కు పిలుపునివ్వడం అభినందనీయమన్నారు. మిలియన్ మార్చ్ తరహాలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడవలసిన అవసరం అన్ని కుల సంఘాలకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉందని చెప్పడం అభినందనీయమని అన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా పట్టుదలతో ఉన్నారు అని ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసంసాధన కోసం జరుగుతున్న పోరాటంలో సమిష్టి కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం ఆర్ కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ అద్దంకి దయాకర్ ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ల కోసం చేస్తున్న ప్రణాళిక బద్ధమైన చర్యలకు బీసీ సంఘాలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బీసీలందరు కాంగ్రెస్ పార్టీకి బీసీ అందరూ బీసీలం దరు సహకరించాలని కోరారు.

## అసంఘటిత కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలి

### - టీవీవీయు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** అక్టోబర్16వ,తేదీన ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిరసిస్తూ..తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్,తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జ్యోతికి గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... అక్టోబర్16వ,తేదీ ప్రపంచ ఆహార దినోత్సవం కాదని,ప్రపంచ ఆకలి దినమని,తెలంగాణ జనాభాలో దాదాపు 80శాతం అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని,కానీ వారికి సరియైన భద్రత లేదని,అసంఘటిత రంగం కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే నిజమైన ఆహార దినమని,తెలంగాణ ప్రభుత్వం అసంఘటిత కార్మికులకు సాంఘిక భద్రత చట్టం అమలు పరుస్తూ,రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ నైపుణ్యం గల వర్కర్లుగా గుర్తిస్తూ కనీస రోజువారి వేతనం రూ.920గా నిర్ణయించాలని,ఉపాధి కూలీలకు వ్యక్తిగత జాబ్ కార్డు మంజూరు చేసి,ఒక్కొక్కరికి 200లరోజుల పని దినాలను కల్పించాలని, కూలీలందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని,60సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రతినెల రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలని,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలకు ప్రసూతి ప్రయోజన చట్టం ప్రకారం ఆరు నెలల పాటు రూ.60వేలు చెల్లించాలని,ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని,భూమిలేని ప్రతి కుటుంబానికి 5ఎకరాల భూమిని ఇవ్వాలని,ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నయ్య,అంజమ్మ,శ్రీనివాసులు,లక్ష్మమ్మ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలను ఆప్క్ ఖాతాలలో జమచేయండి

### - ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కు పీఆర్టియు తెలంగాణ ప్రాతినిధ్యం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుధ్య నిర్వహణ కు నియమించబడిన కార్మికుల 3 నెలల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ వివరాలు గత నెల 29వ తేదీన ఎస్ బి ఐ ప్రధానశాఖలో జిల్లా విద్యాశాఖ ద్వారా ద్వారా జమచేయబడినది. ఎస్ బి ఐ శాఖలలో ఖాతాఉన్న స్కావెంజర్లు గత మాసంలోనే వేతనాలు తీసుకున్నారు.కానీ కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తదితర బ్యాంకులలో అకౌంట్ ఉన్న వారికి ఎస్బిఐ ఐ శాఖ నుండి ఆప్క్ అకౌంట్ లలో (పోస్టింగ్) జమకానందున పారిశుధ్య కార్మికులు ఇంతవరకు వేతనాలందక పడుతున్న ఇబ్బందిని గురువారం ఎస్బిఐ ప్రధాన శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి (చీఫ్ మేనేజర్) కు కలిసి విన్నవించగా వెంటనే సంబంధిత క్లర్క్ ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ రోజు సాయంత్రంలోగా సంబంధిత ఖాతాలలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, నవాబుపేట అధ్యక్ష కార్యదర్శులు శ్యామసుందర్ రెడ్డి,రామకృష్ణ, మండల అసోసియేట్ అధ్యక్షుడు మహేష్, మండల ఆర్థిక కార్యదర్శి భీమ్ రెడ్డి పాల్గొన్నారు.

## 18 న జరిగే బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ లో బిజెపి ప్రత్యక్షంగా పాల్గొంటుంది: బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బంద్ ఫర్ జస్టిస్ కు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అరవింద్ నాయుడు నేతృత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లాలని బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఆదేశం మేరకు వనపర్తి జిల్లా కమిటీ పూర్తిగా బందుకు మద్దతుగా నిలబడతామని జిల్లా లోని 19 మండలాలలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా పాల్గొంటారని పేర్కొనడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యాలయ కార్యదర్శి కుమార్ దాసరాజు ప్రవీణ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవిందు నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి కే నరసింహ చారి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



**పాలమూరు సూర్య న్యూస్:** బీఎస్సీ నర్సింగ్లో సీటు వచ్చినప్పటికీ ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న నగరంలోని పాలకొండకు చెందిన ఆంజనేయులు -లక్ష్మి దంపతుల కుమార్తె అఖిల కు కే.నరసింహ చారి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 40,000 రూపాయలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. మహబూబ్నగర్ ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ లో సీటు సంపాదించిన అఖిలను ఇంటి వద్ద అభినందించి, శ్రద్ధగా చదువుకోవాలని, ట్రస్టు చైర్మన్ కే.గిరిధర్ చారి, సభ్యులు నరేందర్ చారి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసులు బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ నాయకులు వినయ్ నరేష్ లక్ష్మణ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాచారచన పోటీలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం అక్టోబర్ 21 ఫ్లాగ్ డే పోలీసు అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై. బి. నరేష్ , సిబ్బంది ఆధ్వర్యంలో కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు, పోలీసు వారి పాత్ర విద్యార్థులు అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, అనంతరం విజేత విద్యార్థులకు ఎస్సై బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలి
### -కె.యం.చంద్రకాంత్ జిల్లా అధ్యక్షులు
### -టి.యస్.సి.పి.యస్.ఈ.యు మహబూబ్ నగర్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** గురువారం టి యస్ సి పి యస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ,ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొండయ్య కు రావాల్సిన రిటైర్మెంట్ బకాయిల్లో వెంటనే స్పందించి నిన్న 9 లక్షల రూపాయలు వెంటనే తన అకౌంట్ లో జమ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సహకరించిన జిల్లా అధికారులకు ,మీడియా మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పలు శాఖలలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ రిటైర్మెంట్ లాభాలు గ్రాట్యుటీ, పింఛన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జీపీఎఫ్ , జి ఐ ఎస్ సమయానికి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రిటైర్మెంట్ అయ్యి 2 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ హక్కుగా రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం నుంచి రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం అన్నారు.ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు ఉద్యోగులు తమ పిల్లల పెళ్లిళ్ల కోసం, ఇల్లు నిర్మాణం కోసం,చదువుల కోసం చేసిన అప్పులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో తీర్చుదామానుకొని తీరా రిటైర్మెంట్ తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయారాణి అన్నారు. మరికొందరు రిటైర్డ్ ఉద్యోగులు తీవ్రనిరాశలో, మనోవేదనతో గుండెపోటుతో మృతి చెందిన దుస్థితులు కూడా చోటుచేసుకున్నాయని ఒక ఉద్యోగి 30 సంవత్సరాలకు పైగా తన యవ్వనాన్ని ప్రభుత్వ సేవలో అర్పిస్తే, అతనికి దక్కాల్సిన హక్కులు ఇంతలా ఆలస్యమవడం చాలా దారుణమైన, హృదయ విదారకమైన విషయం కావున, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదలచేయాలని డిమాండ్ చేశారు.

## 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై పెద్దమందడి జిల్లా పరిషత్ విద్యార్థులకు అవగాహన



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి లోని జివికె ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడి విద్యార్థులకు సిపీఆర్ కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటు వచ్చినప్పుడు, గుండె పనితీరు ఆగిన వెంటనే తక్షణ సహాయం అందించడానికి సిపీఆర్ విధానం ఎలా చేయాలి, అలాగే దాని ప్రాముఖ్యత ఏంటో గురించి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బుద్వేష్, భార్గవి విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 108 వనపర్తి జిల్లా మేనేజర్ మెహబూబ్ , జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ శాంతన్న 108 సిబ్బంది భాస్కర్, యోగేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బోర్లపడి వ్యక్తి మృతి



**గోపాలపేట, సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన రవీంద్ర గౌడ్ (36) ఎదుట్ల గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన బోర్ల పడి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన రవీంద్ర గౌడ్ గత కొన్ని ఏళ్లుగా మద్యానికి బానిసై ఉండేవాడని మండల పరిధిలోని ఏదుట్ల వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ప్రమాదవశాత్తు బోర్లపడి మృతి చెందాడని భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు మృతుడికి ఇద్దరు అమ్మాయిలు ఉన్నట్లు తెలిపారు.

## యుపిఎస్సీ పరీక్షలో సత్తా చాటిన నల్లమల విద్యార్థి మనోజ్ కుమార్

### - ఆటంకాలు ఎదురైనా తల్లితండ్రుల ప్రోత్సాహంతో విజయం



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** అనుకుంటే సాధించలేనిది లేదంటూ నిరూపిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించే యుపిఎస్సీ పరీక్షలో విజయం సాధించి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ డిపార్ట్మెంట్ లో జాబ్ సాధించిన నల్లమల్లకు ప్రాంతానికి చెందిన మనోజ్ కుమార్ వివరాల్లోకి వెళ్తే అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన అంబరాములమ్మ బాలచంద్రయ్య దంపతులకు ఇద్దరు కూతుర్లు కుమారుడు మనోజ్ కుమార్ వీరిది నిరుపేద కుటుంబం వారు పడ్డ కష్టాలు పిల్లలు పడొద్దనే ఉద్దేశంతో కష్టపడి పిల్లలను చదివించారు యుపిఎస్సీలో విజయం పట్ల కుటుంబ సభ్యులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం మనోజ్ కుమార్ మాట్లాడుతూ యుపిఎస్సీలో మెరుగైన జాబ్ కోసం కష్టపడి చదువుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినయోగం చేసుకుంటూ మరింత ముందుకు వెళ్తానని ఆశాభావం వ్యక్తంచేశారు తాను చిన్నప్పటి నుంచి కష్టాలను చూసి వచ్చిన వ్యక్తిని కాబట్టి నాలాంటి వారికి నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు, ఐజ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల అలజడి

### - నేడు కాంగ్రెస్ పార్టీలోకి భారీ బలగం తో తరలి వెళ్లనున్న ఐజ మండల బిఆర్ఎస్ నాయకుడు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకపురం రాముడు

**ఐజ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అల్లంపూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ లో అలజడి మొదలైంది. ఈ అలజడికి పలు కారణాలు ఉండగా ముఖ్యంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వల్లే టిఆర్ఎస్ పార్టీలోని ఐజ మండల ముఖ్య నాయకులు అసంతృప్తులకు గురైనట్టు పార్టీలో గుసగుసలు వినిపించాయి. ఈ పుకార్లను నిజం చేస్తూ ఐజ మండల బిఆర్ఎస్ ముఖ్య నేతలైన సింగిల్ విండో మాజీ చైర్మన్ అయిన సంకపురం రాముడు , మాజీ జెడ్పిటిసి చిన్న హనుమంతు ఇలా పలువురు నాయకులు ఏఐసీసీ సెక్రెటరీ , అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను హైదరాబాదులోని తన నివాసంలో కలిసి ఈ శుక్రవారం అనగా నేడు సుమారు 2000 మంది కార్యకర్తలతో మేము కాంగ్రెస్ పార్టీలోకి రావాలనుకుంటున్నాము బిఆర్ఎస్ పార్టీలో మేము ఎంత కష్టపడ్డ మాకు సరైన గుర్తింపు లేదని సంపత్ కుమార్ తో అన్నారు. ఈ సందర్భంగా వాళ్లు ఇంకా మాట్లాడుతూ అల్లంపూర్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని సందర్శించిన సందర్భాలూ చాలా తక్కువగా ఉన్నాయని ఏదైనా ఫంక్షన్ ఉంటే తప్ప నియోజకవర్గంలో ఉండరని మిగతా సమయంలో మొత్తం కర్నూల్ కే పరిమితం అవుతారని పైగా ఐజ మండలానికి సంబంధించిన బిఆర్ఎస్ ముఖ్య క్యాడర్లను వేరే మండలాలకు కేటాయించారని మా యువకులకు కానీ, మా నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఎలాంటి క్యాడర్ పోస్టులు ఇవ్వలేదని ఇలాంటివన్ని పరిగణలోకి తీసుకొని విసుగు చెంది కాంగ్రెస్ ప్రజలకు సేవ చేస్తుందని దీనిని మేము గుర్తించామని అందుకే కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నామని అన్నారు. ఈ సంఘటనతో ఐదు మండలంలో ఉలిక్కిపడ్డ బిఆర్ఎస్ ఇతర నాయకులు ఎటు పాలు పోకుండా అయ్యారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు రావడంతో రెట్టింపు ఉత్సాహంతో ఈ స్థానిక సంస్థల్లో ముందుకు వెళ్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అలంపూర్ శాసనసభ్యుల అభిప్రాయాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

## మాదాసి/మాదారి కురువల ఉనికిని నిరాకరించడం తగదు

### - జిల్లా, మండల కమిటీల ఆగ్రహం - 1268 మెమో ప్రకారం మాదాసి/మాదారి ఎస్సీ కులానికి చెందినవారమేం నాయకుల స్పష్టం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్‌కు ఇటీవల కొంతమంది నాయకులు ఈ మండలంలో మాదాసి/మాదారి కురువలు లేరు అని సమర్పించిన వినతిపత్రాన్ని నారాయణపేట జిల్లా మరియు మండల కమిటీలు తీవ్రంగా ఖండించాయి. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ మేము 1268 మెమో ప్రకారం మాదాసి/ మాదారి (ఎస్సీ-30) కులానికి చెందినవారమని, దీనికి సంబంధించిన పత్రాధారాలు మా వద్ద ఉన్నాయని తెలిపారు. గతంలో అవగాహన లోపంతో కొంతమంది పెద్దలకు కురువ బీసీ-బి/11 కుల పత్రాలు జారీ అయినప్పటికీ, ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన హక్కు ప్రకారం సరైన ఎస్సీ కుల ధ్రువీకరణ కోరుతున్నామని చెప్పారు. మా కులం గురించి పూర్తి వివరాలు తెలియక, మాదాసి/మాదారి కురువలు లేరని చెప్పడం సరికాదు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అని వారు పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి గడ్డం తిప్పన్న, మక్తల్ తాలూకా అధ్యక్షుడు అంజప్ప, నారాయణపేట తాలూకా అధ్యక్షుడు బండి హనుమంతు, సింగారం కదుమూరు బాలరాజు, మండల అధ్యక్షులు పొర్ల లింగప్ప, గోవిందప్ప (రిటైర్డ్ టీచర్), ఆశప్ప, వెంకటేష్, నారాయణపేట మండల అధ్యక్షులు బైరంకొండ వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు గునపోల వెంకటప్ప, కుల సంఘ నాయకులు భూత్పూర్ హనుమంతు, మక్తల్ నర్సింలు, ప్రధాన కార్యదర్శి సిద్దు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేసిన అనంతరం నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాకు రాజ్యాంగం ప్రకారం మాదాసి/మాదారి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోతే, న్యాయపోరాటం తప్పదని హెచ్చరించారు.

## నర్వ మండలానికి 35 లక్షల రూపాయలతో నిదులు మంజూరు

### - నేడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి... క్రీడా శాఖ మంత్రి మక్తల్‌కు రాక - సంగ బండ ప్రాజెక్టు దగ్గర చేప పిల్లల పంపిణీ



**నర్వ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య,క్రీడలు, యువజన సర్వీసుల శాఖమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో ప్రత్యేక చోరవతో నర్వ మండలంలోని వివిధ గ్రామాలకు దాదాపుగా 35 లక్షల రూపాయలతో పిడిఆర్.నిదులు,11 రకాల పనులు శాంక్షన్ కావడం జరిగిందనీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మీడియా ద్వారా తెలిపారు. వివరాల ప్రకారం, రాయికోడ్ నుండి కాత్రేవుపల్లి వరకు 3.3 లక్షలు, లంకాల నుంచి ఉంద్యాల వరకు 4.2 లక్షలు, కొత్తపల్లి నుంచి పెద్ద కదుమూరు వరకు 2.4 లక్షలు, రాంపూర్ నుంచి ఉందేకోడు 3.6 లక్షలు, కల్వాల్ నుంచి కర్నే 3.6 లక్షలు, కల్వాల్ నుంచి ముసలాయపల్లి 2.4 లక్షలు, నాగిరెడ్డిపల్లి నుంచి ఉంద్యాల 1.98 లక్షలు, చిత్తనూరు గేట్ నుంచి ఉందెకోడ్ 3.6 లక్షలు, యాంకి నుంచి బెక్కరపల్లి 1.8 లక్షలు, జక్కన్న పల్లి నుంచి సిపూర్ వరకు 3.9 లక్షలు, సీపూర్ నుంచి పెద్దకదుమూరు 3.9 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే నేడు అనగా శుక్రవారం రోజు ఉదయం 8 గంటలకు మక్తల్ నియోజకవర్గనీకి సంగం బండ ప్రాజెక్టు దగ్గర చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి, వివిధ అభివృద్ధి శంకుస్థాపనలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు వస్తున్నారు కావునా నర్వ మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ %ణ%.కృష్ణరెడ్డి,%ణజజ%జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు %హ%.మహేష్, నర్వ గ్రామ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి,రాజుపల్లి సంజీవరెడ్డి,ఉందెకోడ్ కొండప్ప, బోయపాటి నర్సింహ,సాకలిబాబు, వెంకట్రామిరెడ్డి,గడ్డం నర్సింహ,సందిప్ రెడ్డి,శేఖర్ రెడ్డి,గొల్ల మల్లేష్,సాకలి రవి, సత్యా రెడ్డి,మెట్ల శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## 18న బంద్‌కు విద్యాసంస్థలు సంపూర్ణ మద్దతివ్వాలి - బిసిజేఏసి చైర్మెన్ బెక్కం జనార్దన్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బీసీ జేఏసీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆధ్వర్యంలో 18 తారీఖున అన్ని పాఠశాలలు,కళాశాలలు,అన్ని వ్యాపార కేంద్రాలు పూర్తి బందును ప్రకటించాలని బీసీజేఏసీ గురువారం మహబూబ్నగర్ జిల్లాలోని రెడ్ క్రాస్ తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో 18 తారీకు బందుకు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్ధన్ సారధ్యంలో బీసీ కుల సంఘాలు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాలు అందరు కూడా రేపు జరగబోయే బందుకు సంపూర్ణ మద్దతును ప్రకటించారని వారు తెలియజేశారు .బీసీలకు 42 శాతం పార్లమెంటులో బిల్లు అయ్యేవరకు ఈ పోరాటం ఇలానే సాగుతుందని అన్ని పార్టీల వాళ్లు ఈయొక్క జేఏసీలోభాగస్వాములై ముందుకు సాగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీజేఏసీ కన్వీనర్లు కురమోని వెంకటయ్య, ఎన్‌ప్రభాకర్, పాండురంగం, శ్రీనివాససాగర్, మున్నూరు రాజు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాములు, ఇమ్మడి వెంకటేష్, కృష్ణుడు, బిసి స్టేట్ ప్రెసిడెంట్ జుడు నారాయణ రాములు, సాయిలు యాదవ్, రజినీకాంత్, సుధాకర్, రాఘవేందర్, సత్యనారాయణ,రాజు, దోమ వెంకటేష్, జూనియర్ కాలేజ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
17 అక్టోబరు 2025

## సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని, ఈసీపీ ఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎంఎల్‌హెచ్‌పిలకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ చేయడం, నేర్చుకోవడం వల్ల సగటు మనిషి ప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్తప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఆమెతెలిపారు. ప్రతిఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగిం చుకోవాలని సూచించారు. సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండా సగటు మనిషి ఎవరైనా కూడా దీన్ని నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ శిక్షణ మొత్తాన్ని మహబూబ్ నగర్ నుండి వచ్చిన ఎంఐసియు డాక్టర్ రఘు రెడ్డి సిపిఆర్ గురించి శిక్షణ ఇచ్చారు. ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులు పర్యవేక్షకులకు మరియు ఎమ్. ఎల్.హెచ్.పిలకు సిపిఆర్ పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జయచంద్ర మోహన్ తో పాటు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్య ప్రకాష్ ఎన్‌సీడి కోఆర్డినేటర్ విజయ్ కుమార్, అరవింద్ కుమార్ ,అశోక్ , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

### : జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి శ్రీ రమేష్ కుమార్ గారు అన్నారు. గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69వ జిల్లా స్థాయి చదరంగ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "చదరంగం ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనాశక్తి, నిర్ణయ సామర్థ్యాలను పెంచుతుంది. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా సాధ్యమవుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల్లో పట్టుదల, క్రమశిక్షణ, సహనశీలత పెరుగుతాయని అన్నారు. ఈ పోటీల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురు, బాలికలుగా విభజించి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, జిల్లా డివైఎస్ఓ సీతారాం, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ పాండు, పీఈటీల సంఘం అధ్యక్షులు యాదయ్య గౌడ్, నిరంజన్ యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామిని దర్శించుకున్న పాండిచ్చేరి మాజీ సీఎం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలంలో గల శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో పుదుచెర్రీ మాజీ సీఎం వి. నారాయణ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలు చుట్టుపక్కల పరిశీలించారు. ఈ ఆలయాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మాజీ సీఎం వి. నారాయణ స్వామి తెలిపారు. అనంతరం మాజీ సీఎం వి. నారాయణ స్వామినీ శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలులా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారం 6 .7. 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్: ఎన్నికలసంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం తెలంగాణ ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7,8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంద ఏళ్లకు పైబడిన ఓటర్ల జాబితాను వెరిఫై చేయాలని సూచించారు. ఎపిక్ కార్డ్స్, బీఎల్‌వో ఐడికార్డ్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరతగతిన పరిష్కరించాలని ఆదేశించారు. 100 ఏళ్లకు పైబడిన ఓటర్లలో ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి ఓట్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక పారదర్శకంగా ఉంటుంది



**అడ్డాకుల, సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండలకేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన అభియాన్ కార్యక్రమం (అడ్డాకుల, మూసాపేట, బూత్‌పూర్ మండలాల సమన్వయ కమిటీ సమావేశం)లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణ స్వామి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, టీపీసీసీ అబ్జర్వర్లు ఉజ్మా షాకిర్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి వచ్చామని, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈనెల 22న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎమ్మెల్యే జియంఆర్ అప్లికేషన్ అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్‌ను నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా. ఎన్నుకున్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు ఎమ్మెల్యే పెద్దపేట

- ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకటరెడ్డి
- నలబై రేడు లక్షల మూడా నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**బాలానగర్ సూర్య :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికీ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని బాలనాగ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా కేదిరెడ్డిపల్లి గాలిగూడా గ్రామాలలో 42 లక్షల మూధ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకరం చుట్టడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామఅభివృద్ధి కోసం ఏ పనైనా చేయడానికి ఎమ్మెల్యే ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే కృషితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకరం చుట్టడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు నిక్కచ్చిగా పనిచేస్తుందని వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి , నర్సింహా రెడ్డి యాదగిరి, రాము మరియు గలీగూడ గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయుడుకు వినతి పత్రం అందజేత




**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ కేవీపీఎస్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేట్ పాఠశాలలో చదివే 30 వేల మంది పేద విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా వారి నివాసాల వద్దనే ఉంటున్నారని విద్యార్థులకు 180 కోట్లు రూపాయల నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే విజయుడు కి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూపేద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ఏపరంజ్యోతి కెవిపిఎస్ జిల్లా సంఘం అధ్యక్షతన జిల్లా కార్యదర్శి జి రాజు జిల్లాఉపాధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటస్వామి ఉండవల్లి కేవీపీఎస్ నాయకులు ప్రభాకర్ ఎస్సీ రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకుడు ఎం బుచ్చన్న మరియు సత్యరాముడు బిఆర్ఎస్ యువ నాయకులు ఆర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757